యువతరం.. కదిలింది

- కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి
- రూ.30 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు

7



అభివృద్ధి పనుల్లో యువకులు



మహబూబ్‌నగర్ మునిసిపాలిటీ పరిధిలోని ఎదిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

నేటి నుంచి ఎస్ఏ-2 పరీక్షలు

- ఒకటి నుంచి 9వ తరగతి వరకు
- ఉమ్మడి జిల్లాలో 3,225 బడులు
- పరీక్షలు రాయనున్న 3.5 లక్షల మంది విద్యార్థులు
- 1 నుంచి ఐదో తరగతి వరకు నచ్చిన పబ్లికేషన్ నుంచి వచ్చిన ప్రశ్నపత్రాలతో పరీక్షలు నిర్వహించుకునే అవకాశం
- ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ అధికారులు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బుధవారం నుంచి 17వ తేదీ వరకు ఒకటి నుంచి తొమ్మిదో తరగతికి వరకు వార్షిక పరీక్షలు ఎస్ఏ-2 (సమ్మెటివ్ అసెస్‌మెంట్-2) నిర్వహించేందుకు విద్యా శాఖ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేట్, గురుకుల పాఠశాలల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. 3,225 పాఠశాలల్లోని 3.50 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. డీసీఈబీ(ఉమ్మడి జిల్లా పరీక్షల విభాగం) రూపొందించిన ప్రశ్నపత్రాల ద్వారానే పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో డీసీఈబీ రూపొందించిన ప్రశ్నపత్రాల ద్వారానే పరీక్షలు నిర్వహించనుండగా, ప్రైవేట్ పాఠశాలల్లో మాత్రం 1 నుంచి ఐదో తరగతి వరకు వారికి నచ్చిన పబ్లికేషన్ నుంచి వచ్చిన ప్రశ్నపత్రాలతో లేదా డీసీఈబీ ప్రశ్న పత్రాలతో పరీక్షలు నిర్వహించుకునే అవకాశం ఉంది. 6 నుంచి 9వ తరగతి వర కు మాత్రం డీసీఈబీ నుంచి వచ్చిన ప్రశ్న పత్రాలతోనే పరీక్ష లు నిర్వహించాలనే నిబంధనలు ఉన్నాయి. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మీడియాలకు సంబంధించి ప్రశ్నపత్రాలు ఇప్పటికే కాంప్లెక్స్ పాఠశాలల నుంచి అన్ని పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు తీసుకెళ్లారు.

టైం టేబుల్ ఇలా..

1 నుంచి 7వ తరగతుల వరకు ఉద యం 9 గంటల నుంచి 11:30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. ఎనిమిదో తరగతికి ఉదయం 9 గంటల నుంచి 11.45 గంటల వరకు, తొమ్మిదో తరగతికి ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. ఫిజికల్ సైన్స్, జీవశాస్త్రం పరీక్షలు మాత్రం ఉదయం 9 గంటల నుంచి 10:30 వరకు ఉంటాయి.

23న ప్రగతి పత్రాల అందజేత

పరీక్షలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయులు జవాబు పత్రాల మూల్యాంకనం చేసి, మార్కులను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ నెల 23న పాఠశాల చివరి పనిదినం కావడంతో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి, ప్రగతి నివేదిక పత్రాలను అందిస్తారు. ఈ నెల 24 నుంచి జూన్ 12 వరకు విద్యార్థులకు వేసవి సెలవులు ఉంటాయి. జూన్ 13 నుంచి 2025-2026 విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుంది.



పూలతేరుపై శ్రీరామచంద్రుడు

- రామనామ స్మరణతో మార్మోగిన సిరసనగండ్ల
- స్వామి వారి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు
- నేడు పెద్ద రథోత్సవం

7

ధ్యానులను ఆకర్షిస్తున్న ఓంకారపురేశ్వరం

- ఎత్తయిన కొండల నడుమ అష్టాదశ పిరమిడ్లు



ఓంకార పురేశ్వరంలోని అష్టాదశ పిరమిడ్లు

7


మార్చాలలో ఘనంగా రథోత్సవం

రూ.100 కోట్లు కృష్ణార్పణం

- కృష్ణానదిలో వజ్రాలమడుగు వద్ద 2004లో టెయిల్‌పాండ్ నిర్మాణం
- ఒక టీఎంసీ నీటిని నిల్వ ఉంచి రివర్స్ పంపింగ్ ద్వారా నిరంతరం విద్యుత్ ఉత్పత్తి చేయడమే లక్ష్యం
- నాసిరకం పనులతో నిర్మాణం పూర్తి కాకుండానే గండి
- అప్పటికే రూ.99 కోట్ల బిల్లులు చెల్లించిన ప్రభుత్వం
- నాణ్యతను పట్టించుకోని కాంట్రాక్టర్‌పై చర్యలు శూన్యం
- పదేళ్లుగా పట్టించుకోని గత ప్రభుత్వం
- దానిని కూల్చి కొత్తగా నిర్మించాలని ప్రభుత్వానికి తాజాగా ఐఐటీ నిపుణుల బృందం నివేదిక

కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, అధికారుల ఉదాసీన వైఖరి వల్ల రూ.100 కోట్లు నీటి పాలయ్యాయి. కృష్ణానదిలో.. శ్రీశైలం ప్రాజెక్టు ముందు భాగంలో.. వజ్రాల మడుగు వద్ద 2004లో నిర్మాణం చేపట్టిన టెయిల్‌పాండ్(సపోర్టు డ్యాం)కు నాసిరకం పనుల వల్ల గండి పడింది. దాంతో.. దీని ద్వారా ఒక టీఎంసీ నీటిని నిల్వ చేసి, ఆ నీటిని మళ్లీ జలాశయంలోకి మళ్లించి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం నీరుగారిపోయింది. బాధ్యులపై ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. కాగా, ఇటీవల హైదరాబాద్ నుంచి వచ్చిన ఐఐటీ నిపుణుల బృందం టెయిల్‌పాండ్‌ను పరిశీలించి, గండిని పూడ్చడం వల్ల మరోసారి కూలిపోయే ప్రమాదం ఉందని, దానిని పూర్తిగా తొలగించి కొత్తగా నిర్మించాలని ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు తెలుస్తోంది.

- దోమలపెంట (ఆంధ్రజ్యోతి)



కృష్ణానదిలో వజ్రాల మడుగు దగ్గర నిర్మాణంలో ఉండగానే టెయిల్‌పాండ్‌కు పడిన గండి

శ్రీశైలం భూగర్భ జల విద్యుత్ కేంద్రం నిర్మాణం ఆసియా ఖండంలోనే అత్యద్భుతం. జపాన్ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన ఈ విద్యుత్ కేంద్రంలో పంపు మోడ్ పద్ధతిలో(నదిలోకి నీటి మళ్లించడం) ద్వారా నిరంతరం విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు శ్రీశైలం జలాశయానికి 14.500 కిలో మీటర్ల దూరంలో.. వజ్రాల మడుగు పరుపుల బండ దగ్గర టెయిల్‌పాండ్(సపోర్టు డ్యాం) నిర్మాణం కోసం 2003-04లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తలపెట్టింది. రూ.125 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసింది. నిర్మాణ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలువగా, గతంలో శ్రీశైలం ఎడమ గట్టు జలవిద్యుత్ కేంద్రం నిర్మాణం కోసం సొరంగం(టన్నెల్) పనులు పూర్తి చేసిన పటేల్ కంపెనీ రూ.100 కోట్లకు టెండర్లు దక్కించుకుంది. 2004-05 సంవత్సరంలో పనులు ప్రాంభించింది. కృష్ణానదిలో.. సాగర్ బ్యాక్ వాటర్‌లో.. వజ్రాల మడుగు ప్రాంతంలో.. ఉమ్మడి మహబూబ్‌నగర్-కర్నూల్ జిల్లా సరిహద్దులో 512 మీటర్ల పొడవు, 170 మీటర్ల ఎత్తున ఈ టెయిల్‌పాండ్ నిర్మించడం వల్ల శ్రీశైలం జలాశయం వైపు ఒక టీఎంసీ నీరు నిల్వ ఉంటుంది. 2004లో నిర్మాణ పనులు చేపట్టిన పటేల్ కంపెనీ సీజన్లలో అడుగు భాగం నుంచి 70 మీటర్ల ఎత్తు వరకు నిర్మాణం చేపట్టింది. ప ర్యావరణ అనుమతులు లేవనే అటవీ శాఖ అభ్యంతరాలతో 2006 నుంచి 2009 వరకు పనులు ఆగిపోయాయి. సదరు కాంట్రాక్టు సంస్థ చేసిన పనులకు జెన్‌కో నుంచి రూ.36 కోట్లు చెల్లించారు. 2010లో అటవీ శాఖ ఇబ్బందులతో తాము పనులు పూర్తి చేయలేమని పటేల్ కంపెనీ కాంట్రాక్టును రద్దు చేసుకుంది. మిగతా పనులను పూర్తి చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన బీవీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2014లో వర్క్స్ ప్రాంభించింది. 512 మీటర్ల పొడవులో ఉన్న టెయిల్‌పాండ్‌ను ఎడమ వైపునకు 170 మీటర్ల ఎత్తు వరకు 30 మీటర్ల పనులు పూర్తి చేశారు. మిగతా 168.3 మీటర్ల ఎత్తుకు కాంక్రీట్ పనులు జరుగుతున్న క్రమంలో 2015 నవంబరు 19న ఎడమ గట్టు విద్యుత్ కేంద్రంలో 3 యూనిట్లు, కుడి గట్టు విద్యుత్ కేంద్రంలో 4 యూనిట్ల ద్వారా(ఒక్కోటి 150 మెగా వాట్ల సామర్థ్యం) విద్యుత్ ఉత్పత్తి చేసి, 36 వేల క్యూసెక్కుల నీటిని బయటికి విడుదల చేయగా టెయిల్‌పాండ్‌కు గండి పడింది. అప్పటికే బీవీఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్‌కు రూ.41 కోట్ల బిల్లులు చెల్లింపులు జరిగిపోయాయి. రూ.కోటి మాత్రమే చెల్లించాల్సి ఉన్నది. కాగా, టెయిల్‌పాండ్ అడుగు భాగం నుండే నాసిరకమైన మెటీరియల్ వాడుతూ పనులు చేస్తున్నారని స్థానిక కార్మిక నాయకులు ప్రశ్నించినా అప్పట్లో అధికారులు పెడచెవిన పెట్టడం వల్లే రూ.100 కోట్ల నిధులు బూడిదలో పోసిన పన్నీరయ్యాయని దోమలపెంట, ఈగలపెంట గ్రామాలకు చెందిన వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్మాణం పూర్తి చేసి ఉంటే..

టెయిల్ పాండ్ నిర్మాణం పూర్తయి ఉంటే శ్రీశైలం జలాశయం వైపునకు ఒక టీఎంసీ నీరు నిల్వ ఉండేది. దీంతో పంపుమోడ్ పద్ధతిలో శ్రీశైలం జలాశయంలోకి నీటిని మళ్లించి, అదే నీటితో కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో నిరంతరాయంగా విద్యుత్ ఉత్పాదన కొనసాగించే అవకాశం ఉండేది. ప్రస్తుత పరిస్థితుల్లో జలాశయాల్లో నీటి మట్టం తగ్గుముఖం పట్టినా నిల్వ ఉన్న ఒక టీఎంసీ నీటితో కోతలు లేకుండా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకునే పరిస్థితి ఉండేదని ఉద్యోగ విరమణ పొందిన ఇంజనీర్లు చెబుతున్నారు.

ఐఐటీ నిపుణుల పరిశీలన

నీటి కోతకు గురై, గండి పడిన టెయిల్ పాండ్‌ను పునఃర్నిర్మాణం చేసేందుకు ఇటీవల హైదరాబాద్ నుంచి ఐఐటీ నిపుణుల బృందం పరిశీలించి, ప్రభుత్వానికి డీపీఆర్ అందిం చింది. ప్రస్తుత పరిస్థితుల్లో పడిన గండిని పూడ్చటం వల్ల మరోసారి కూలిపోయే ప్రమాదం ఉన్నందున్న పూర్తిగా తొలగించి అదే స్థానంలో టెయిల్‌పాండ్ నిర్మాణం చేపట్టేందుకు నివేదికను సిద్ధం చేసినట్లు సమాచారం. త్వరలోనే నిర్మాణం

(మిగతా 6లో..)

డిండి ఎత్తిపోతలతో పాలమూరుకు తీరని నష్టం

- జిల్లా ఎమ్మెల్యేలు సీఎంను నిలదీయాలి
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

6



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న నాగం జనార్దన్‌రెడ్డి

సొరంగంలో ఆగని నీటి ఊట

- మోటార్ల ద్వారా బయటకు పంపింగ్
- మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్
- టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

6



ఎస్ఎల్‌బీసీలో కొనసాగుతున్న సహాయక చర్యలు

వంట గ్యాస్ మంట

- గృహ వినియోగ సిలిండర్‌పై రూ.50 పెంపు
- జోగుళాంబ గద్వాల జిల్లా ప్రజలపై నెలకు రూ. 40 లక్షల అదనపు భారం
- జిల్లాలో మొత్తం 1,94,567 కనెక్షన్లు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న సామాన్య మహిళలు

అయిజ టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వంటింట్లో గ్యాస్ మంటలు మొదలయ్యాయి. ఒక్కో వంటగ్యాస్ సిలిండర్‌పై మంగళవారం నుంచి అదనంగా రూ.50 పెరగనున్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రకటనతో సామాన్య, మధ్యతరగతి మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గృహావసరాలకు వినియోగించే 14.2 కిలోల బరువుండే సిలిండర్ ధర మంగళవారం నుంచి రూ.50 పెరగనుంది. దీంతో ధర రూ. 925 కానుంది.

జిల్లాకు రూ.40 లక్షల అదనపు భారం

జోగుళాంబ గద్వాల జిల్లాలోని 13 మండలాల్లో మొత్తం 10 గ్యాస్ ఏజెన్సీలు ఉన్నాయి. గద్వాలలో రెండు, అయిజ, వడ్డేపల్లి, శాంతినగర్, అలంపూర్, ధరూర్, మల్దకల్, ఇటిక్యాల, మానవపాడు, గట్టు కేంద్రాల్లో ఉన్న ఈ ఏజెన్సీల పరిధిలో గృహ వినియోగదారులు వినియోగించే గ్యాస్ కనెక్షన్‌లు 1,94, 567 ఉన్నాయి. మంగళవారం నుంచి పెరిగిన ధరతో జిల్లా ప్రజలపై నెలకు సుమారు రూ.40 లక్షల అదనపు భారం పడనున్నది.



భరించలేని భారమే..

ప్రభుత్వం ఈ విధంగా వంట గ్యాస్ సిలిండర్‌పై ధరలు పెంచుతూ పోతే మాలాంటి పేదవారికి భరించలేని భారమే అవుతోంది. ఇప్పటికే పెరిగిన నిత్యావసర సరకుల ధరలతో ఇబ్బందులు పడుతున్నాయి. ప్రభుత్వాలు కూడా ప్రజలకు సంబంధించిన ప్రతీ వస్తువుపై ఈ విధంగా ధరలు పెంచుతూ పోతే సామాన్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రభుత్వం మరోసారి ఆలోచించి సిలిండర్ ధరను తగ్గిస్తే బాగుంటుంది.



- మద్దమ్మ, దేవబండ గ్రామం, అయిజ

నిబంధనల మేరకు నడుచుకుంటాం



ప్రభుత్వం గ్యాస్ సిలిండర్‌పై ధరను పెంచిన నేపథ్యంలో నిబంధనల మేరకు నడుచుకుంటాం. జోగుళాంబ గద్వాల జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలు నిబంధనలకు లోబడే లబ్ధిదారుల వద్ద రుసుం వసూలు చేయాలి. ఎవరైనా అధికంగా వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం.

- స్వామికుమార్, డీఎస్‌వో, గద్వాల జిల్లా

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

ఉపాధ్యాయురాలు మందలించడమే కారణం

- నాగనూలు కేజీబీవీని పరిశీలించిన డీఈవో రమేశ్‌కుమార్
- చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

6



నాగనూలు కేజీబీవీ వద్ద విద్యార్థిని, తల్లిదండ్రులతో కలిసి ఆందోళన చేస్తున్న ఏబీవీపీ, బీఎస్ఎఫ్ నాయకులు

గ్రామాల్లో ప్రజలు కలిసి మెలిసి జీవించాలి

వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి జీవించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట మండలంలోని ముమ్మళ్లపల్లి గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. ఎస్సీ కాలనీ ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన సీసీ రోడ్ల పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆ కాలనీకి చెందిన అడ్డాకుల లక్ష్మి ఇంటికెళ్లి ప్రభుత్వం అందించిన సన్న బియ్యంతో వండిన అన్నాన్ని ఆ కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. గ్రామాల్లో ఒకరు తక్కువ.. ఒకరు ఎక్కువ కాదని, మనుషులందరూ సమానమేనని తెలిపారు. కులం పేరుతో దూషిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు ఉన్నారు.



సహపంక్తి భోజనం చేస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

రైతుల ఆర్థికాభివృద్ధికి పరిశోధనలు

నాగర్‌కర్నూల్ కలెక్టర్ బదావత్ సంతోష్

బిజినేపల్లి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): రైతుల ఆదాయ అభివృద్ధికి శాస్త్రవేత్తలు వ్యవసాయ పరిశోధనలు సాగించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెంలోని ప్రొఫెసర్ జయశంకర్ దక్షిణ తెలంగాణ వ్యవసాయ పరిశోధన ప్రాంతీయ కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా సంఘ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వాతావరణంలో వచ్చే మార్పులకు అనుగుణంగా, రైతులకు తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చేలా ఉండాలన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం చేపడుతున్న వివిధ వినూత్న కార్యక్రమాలను గుర్తు చేస్తూ అధికారులను అభినందించారు. ఈ ప్రాంత వాతావరణ పరిస్థితులకు అనువైన వంగడాలను, తక్కువ నీటి వినియోగం, తక్కువ కాల పరిమితి, తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడినిచ్చే రకాలను అభివృద్ధి చేసి రైతులకు అందివ్వాలని సూచించారు. కార్యక్రమంలో పరిశోధన సంచాలకులు డాక్టర్ బలరాం, విస్తరణ సంచాలకు లు డాక్టర్ ఎం యాకాద్రి, ఏడీఆర్ డాక్టర్ సుధాకర్, జేడీఏ సుచరిత, ఉమ్మడి జిల్లాలోని వ్యవసాయశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు ఉన్నారు.



ఆర్ఏఆర్ఎస్ ఆడిటోరియంలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

సొరంగంలో ఆగని నీటి ఊట

- మోటార్ల ద్వారా బయటకు పంపింగ్
- మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్
- టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి


సమావేశంలో మాట్లాడుతున్న టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి

నాగర్‌కర్నూల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట సమీపంలోని ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో నీటి ఊట ఆగడం లేదు. నిరంతరం ఉబికి వస్తున్న నీటిని అత్యధిక సామర్థ్యం ఉన్న మోటర్లతో బయటకు పంపింగ్ చేస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి తెలిపారు. మంగళవారం టన్నెల్ ఇన్‌లెట్-1 వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొరంగంలోని ప్రమాదకర ప్రదేశం మినహా మిగిలిన భాగంలో సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఐదు ఎక్స్‌కవేటర్ సహాయంతో, కన్వేయర్ బెల్టు ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు చెప్పారు. తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న టీబీఎం భాగాలను దక్షిణ మధ్య రైల్వేకు చెందిన సహాయక బృందాలు నిరంతరం కత్తిరిస్తూ లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. సమావేశం లో ఆర్మీ అధికారులు, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్‌కుమార్‌సింగ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, సింగరేణి మైన్స్ రెస్క్యూ అధికారులు, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు పాల్గొన్నారు.

జూరాల ప్రాజెక్టు నుంచి నీటి విడుదల


జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ నుంచి విడుదలవుతున్న సాగునీరు

అమరచింత, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి మంగళవారం ఉదయం సాగునీటిని విడుదల చేశారు. ప్రాజెక్టులో తగ్గుతున్న నీటిని దృష్టిలో ఉంచుకుని అధికారులు జనవరిలో వారబంది పద్ధతిని కొనసాగించారు. ప్రాజెక్టులో మరింత నీరు తగ్గడంతో గత వారం నీటి విడుదలను నిలిపివేశారు. రైతుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే, మంత్రి ఆదేశాలతో రెండు రోజుల పాటు సాగునీటిని విడుదల చేయడానికి ప్రాజెక్టు అధికారులు ఒప్పుకున్నారు. జూరాల కుడి, ఎడమ కాలువ నుంచి సాగు నీటికి చివరి దఫాగా విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ప్రధాన ఎడమ కాలువ నుంచి 550, ప్రధాన కుడి కాలువ నుంచి 350 క్యూసెక్కుల చొప్పున, మొత్తం 0.2 టీఎంసీల నీటిని దిగువకు వదిలారు. నీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రాజెక్టు ఈఈ జగన్మోహన్ పేర్కొన్నారు.

డిండి ఎత్తిపోతలతో పాలమూరుకు తీరని నష్టం

- జిల్లా ఎమ్మెల్యేలు సీఎంను నిలదీయాలి
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): డిండి ఎత్తిపోతల పథకం ద్వారా ఏదుల రిజర్వాయర్ నుంచి నల్గొండ జిల్లాకు నీటిని తరలిస్తే ఉమ్మడి పాలమూరు జిల్లాకు తీరని నష్టం జరుగుతుందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. డిండి ఎత్తిపోతల కోసం జీవో 105తో ఏదుల రిజర్వాయరు నుంచి 1 టీఎంసీ నీళ్లు తీసుకెళ్లడం ఈ ప్రాంతానికి తీరని ద్రోహమన్నారు. పరిస్థితిని చూస్తుంటే జిల్లాలోని మంత్రి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీకి సాగునీటి ప్రాజెక్టులపై ఏమాత్రం అవగాహన లేదని అర్థమవుతోందని విమర్శించారు. నల్గొండకు నీటిని ఇవ్వాలనుకుంటే కేసీఆర్ ఇచ్చిన గత జీవోతో శ్రీశైలం నుంచి నీటిని తరలించే అవకాశం ఉందన్నారు. కానీ ప్రభుత్వంలో కీలకంగా ఉన్న నల్గొండ జిల్లా మంత్రులే డిండి ప్రాజెక్టుతో ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ పాలమూరుకు జరిగే నష్టంపై సీఎంతో మాట్లాడి జీవోను రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. డిండి ఎత్తిపోతల జీవోను రద్దు చేయకపోతే ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. అదేవిధంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనుల్లో 3.5 కిలోమీటర్ల పనులను త్వరితగతిన పూర్తి చేసి వట్టెం, కర్వెన, ఉదండాపూర్ రిజర్వాయర్లను నిర్మించాలని నాగం డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.100 కోట్లు కృష్ణార్పణం

(5వ పేజీ తరువాయి)

కోసం అవసరమయ్యే నిధులను కేటాయించేందుకు తెలంగాణ ప్రభుత్వ సిద్ధంగా ఉన్నదని కొందరు ఇంజనీరు చెబుతున్నారు.

చర్యలు శూన్యం..

మొదటి నుంచి టెయిల్‌పాండ్ పనులు నాసిరకంగా జరుగుతున్నా పర్యవేక్షించాల్సిన సివిల్ ఇంజనీరింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్య వహరించడం వల్ల కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టారు. డ్యాం మధ్యలో కాంక్రీట్‌కు బదులు నదిలో ఉండే పెద్దపెద్ద బండరాళ్లను నింపడంతో పనులు జరుగుతున్న సమయంలోనే గండి పడింది. ఇందుకు బాధ్యులు ఎవరు, నాసిరకం పనులు చేసిన కాంట్రాక్టరా?, ఇంత జరుగుతున్నా వారిచ్చే మామూళ్లకు ఆశపడి కళ్లు మూసుకున్న అధికారులదా? అనేది తేలాల్సి ఉంది. సంఘటన జరిగి పదేళ్లు అవుతున్నా గత ప్రభుత్వం బాధ్యులపై చర్యలు తీసుకోలేదు.


నాసిరకం సామగ్రితో నిర్మాణం చేపట్టిన వియర్ సైట్ (ఫైల్)

తండ్రిపై తనయుడి దాడి

- యువకుడిపై కేసు నమోదు

నవాబ్‌పేట, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి) : తాగిన మైకంలో కన్న తండ్రి, అక్కపై దాడి చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్‌ఐ విక్రం మంగళవారం తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండలంలోని కాకర్లపాడ్ గ్రామానికి చెందిన మొగులయ్య కొంత కాలంగా తాగుడుకు బానిసయ్యాడు. తండ్రి దండు బాలయ్య, అక్క ఎనుగొండ మైబమ్మలతో తరుచూ గొడవపడుతున్నాడు. అలాగే మంగళవారం ఉదయం 8 గంటల సమయంలో తండ్రిపై దాడికి పాల్పడ్డాడు. అడ్డుకునేందుకు యత్నించిన అక్క పైనా దాడి చేశాడు. వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

తల్లీ కూతుళ్లపై దాడి

- కేసు నమోదు

నవాబ్‌పేట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : తల్లీ కూతుళ్ల మీద దాడి చేసిన యువకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ విక్రం తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రానికి చెందిన లక్ష్మమ్మ ఈనెల ఏడున నవాబ్‌పేటలోని కుమార్తె లలితమ్మ ఇంటికి వచ్చింది. మంగళవారం ఆమె తన మనమడితో కలిసి వియ్యంకురాలి ఇంటికి కాలినడకన వెళ్తుండగా సురేశ్ అనే యువకుడు ఆమెతో గొడవకు దిగాడు. దుర్భాషలాడుతూ ఇంట్లోకి లాక్కెళ్లి దాడి చేశాడు. విషయం తెలియడంతో కుమార్తె లలిత, ఆమె భర్త శివకుమార్ అక్కడికి చేరుకొని అడ్డుకునేందుకు యత్నించగా, వారిపైనా దాడి చేశాడు. సంఘటనపై లలిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

మిర్చి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా


ఉండవల్లి శివారులో బోల్తాపడిన మిరపకాయల లోడు ట్రాక్టర్

ఉండవల్లి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, ఉండవల్లి గ్రామ శివారులో మంగళవారం మిర్చి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాపడింది. ప్రాగటూరుకు చెందిన రైతు తేజ తన పొలంలో పండిన మిర్చిని ఉండవల్లి సమీపంలోని కోల్డ్ స్టోరేజీకి ట్రాక్టర్‌లో తరలిస్తున్నారు. గ్రామ సమీపంలో ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో మిర్చి బస్తాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయాయి. అనంతరం బస్తాలను మరో ట్రాక్టర్‌లోకి ఎక్కించి గోదాంకు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

గద్వాల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, గద్వాల మండల పరిధిలోని పరమాల స్టేజీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మల్దకల్ మండలం, అమరవాయి గ్రామానికి చెందిన గడ్డమీది రాజు అనే వ్యక్తి ద్విచక్రవాహనంపై వచ్చి జములమ్మ దేవతను దర్శించుకున్నాడు. అనంతరం స్వగ్రామానికి తిరిగి వెళ్తుండగా పరమాల గ్రామ స్టేజీ సమీపంలో మల్దకల్ నుంచి గద్వాలకు వస్తున్న డీసీఎం వ్యాను ఢీకొన్నది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తీసుకెళ్లారు. సంఘటనపై తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోస్గి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): నారాయణపేట జిల్లా కోస్గి మండల శివారులో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ బాల్‌రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం తెల్లవారుజామున గుండుమాల్ మండల కేంద్రం నుంచి కోస్గికి కృష్ణ అనే వ్యక్తి ఇసుకను తరలిస్తుండగా పక్కా సమాచారంతో పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

డిండిచింతపల్లి వాగు వద్ద..

వంగూరు, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలోని డిండిచింతపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ మహేందర్ తెలిపారు. పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని డ్రైవర్ అంజిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

విద్య ద్వారానే బంగారు భవిష్యత్తు

- ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి): విద్య ద్వారానే బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవచ్చని నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. మంగళవారం చిట్టెం నర్సిరెడ్డి స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ మెర్సీవసంత అధ్యక్షతన కళాశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల బాలికలకు, యువతకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారికి క్రీడలు, వివిధ రంగాల్లో నైపుణ్యం కల్పిస్తూ, ఉపాధికి బాటలు వస్తుందన్నారు. నియోజకవర్గాన్ని విద్య, వైద్యం పరంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి, కళాశాల అధ్యాపకులు రంగారెడ్డి, జానీ, ఈ.నారాయణగౌడ్, ఏ.భాస్కర్‌రెడ్డి, జి.శ్రీనివాస్, రాజ్‌కుమార్, లక్ష్మారెడ్డి, జైపాల్‌రెడ్డి, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేయండి


జిల్లా కేంద్రంలో డీఈవో రమేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బంజారా గిరిజన సంఘం నాయకులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): బడికి వెళ్లకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న బిజినేపల్లి మండలం రూప్లాతండా ప్రాథమిక పాఠశాల మూసివేతకు కారణమైన ఉపాధ్యాయుడిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ బంజారా గిరిజన సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రూప్లాతండాలో పని చేస్తున్న ఆయన ఓ ఉపాధ్యాయ సంఘం నాయకుడిగా ఉంటూ బడికి వెళ్లకపోవడంతో ఉన్న 12 మంది విద్యార్థులు రావడం లేదని, దీంతో జీరో ఎన్‌రోల్‌మెంటు కింద రూప్లాతండా బడి విద్యాశాఖ అధికారులు మూసివేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో అక్కడి ఉపాధ్యాయుడిని ఇతర పాఠశాలకు డిప్యూటేషన్‌పై సర్దుబాటు చేశారని వివరించారు. గతంలో ఆ పాఠశాల ఉపాధ్యాయుడి పనితీరుపై డీఈవోకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి వెంటనే స్పందించి రూప్లాతండా పాఠశాల మూసివేతకు కారణమైన సదరు ఉపాధ్యాయుడిపై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బంజారా గిరిజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వి.శ్రావణ్‌నాయక్, సంతోష్, శ్రీను, వంశీ తదితరులు ఉన్నారు.

కొల్లాపూర్‌లో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం


ఒరిగిన హైమాస్ట్ లైటు స్తంభం

కొల్లాపూర్, ఏప్రిల్8(ఆంధ్రజ్యోతి): కొల్లాపూర్ పట్టణ కేంద్రంలో సాయంత్రం నాలుగు గంటలకు వీచిన ఈదురు గాలులకు అరగంటకు పైగా కురిసిన వర్షానికి పట్టణంలోని పలు ప్రాంతాలలో విద్యుత్ స్తంభాలు వంగి, వైర్లు తెగిపోవడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని వరిదెల మహబూబ్ స్వాని దర్గా వద్ద హైమాస్ట్ లైట్ పోల్ విరిగిపోవడంతో పాటు 10వ వార్డులో విద్యుత్ స్తంభాలు విరిగిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. సాయంత్రం 4 నుంచి రాత్రి 9 గంటల వరకు విద్యుత్ సరఫరా లేకపోవడంతో పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో సెల్‌ఫోన్ టవర్ సిగ్నల్ కూడా పని చేయకపోవడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రి వేళ వరకు విద్యుత్ అధికారులు అంతరాయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే దిశగా పని చేశారు.

విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

- ఉపాధ్యాయురాలు మందలించడమే కారణం
- నాగనూలు కేజీబీవీని పరిశీలించిన డీఈవో రమేష్‌కుమార్
- చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల డిమాండ్

నాగర్‌కర్నూల్ టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయురాలు మందలించిందని మనస్తాపంతో కేజీబీవీ విద్యార్థిని చేతికి గాయం చేసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూలులో గల కేజీబీవీలో తాడూరు మండలం అంతారం గ్రామానికి చెందిన యామిని అనే విద్యార్థిని 9వ తరగతి చదువుతోంది. ఆదివారం రాత్రి భోజనం తర్వాత స్టడీ అవర్‌కు ఆలస్యంగా వచ్చిందనే నెపంతో కళ్యాణి అనే ఉపాధ్యాయురాలు విద్యార్థిని తరగతి గది బయట గంటల తరబడి నిలుచోబెట్టింది. దీంతో మనస్తాపం చెందిన విద్యార్థిని కత్తితో అర చేతికి గాయం చేసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. విషయం తెలుసుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు ఈ సంఘటనపై సోమవారం జిల్లా విద్యాధికారి రమేష్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు డీఈవో మంగళవారం ఎంఈవో భాస్కర్‌రెడ్డితో కలిసి నాగనూలు కేజీబీవీని పరిశీలించి విచారణ చేపట్టారు. తోటి విద్యార్థులతో పాటు మిగతా ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో వివరాలను తెలుసుకున్నారు. దీంతో విషయం తెలుసుకున్న ఏబీవీపీ, బీఎస్‌ఎఫ్ నాయకులు అక్కడికి చేరుకొని బాధితులతో కలసి కేజీబీవీ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. విద్యార్థినిని వేధింపులకు గురిచేసిన ఉపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీంతో విద్యార్థిని తల్లిదండ్రులతో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయురాలి నుంచి రాతపూర్వకంగా వివరణ తీసుకున్నామని, జిల్లా కలెక్టర్‌కు నివేదించి తదుపరి చర్యలు తీసుకుంటామని డీఈవో హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

ఉపాధ్యాయురాలికి షోకాజ్ నోటీసు

నాగనూలు కేజీబీవీ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం సంఘటనపై విచారణ చేసిన డీఈవో రమేష్‌కుమార్ నివేదిక ఆధారంగా కారకురాలైన ఆంగ్ల ఉపాధ్యాయురాలు కళ్యాణికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఉపాధ్యాయురాలు వివరణ అనంతరం పూర్తి స్థాయిలో క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

సుర్రుమంటున్న ఎండలు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): భానుడు తన ప్రతాపంతో ఎండలు సుర్రుమంటున్నాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంకాలం 5 గంటల వరకు కూడా సూర్యుడు తన ఉగ్రరూపాన్ని వీడటం లేదు. ఫలితంగా మంగళవారం అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

జోగుళాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డిలో గరిష్ఠంగా 40.1, కనిష్ఠంగా 26 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. వనపర్తి మండలంలో అత్యధికంగా 39.9 డిగ్రీలుగా అత్యల్పంగా ఘనపూర్ మండలంలో 38.1 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో గరిష్ఠం 37.8 డిగ్రీలు, కనిష్ఠం 24, నారాయణపేట జిల్లా లో గరిష్ఠం 37 డిగ్రీలు, కనిష్ఠం 33 డి గ్రీలు నమోదైంది. నాగర్‌కర్నూల్ జిల్లాలో గరిష్ఠం 36 డిగ్రీలు, కనిష్ఠం 23 డిగ్రీలు నమోదైంది.

కొనసాగుతున్న మూల్యాంకనం

- ఉపాధ్యాయులు సరిపోక సర్దుబాటు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగుతోంది. అయితే తెలుగు సబ్జెక్టు ఉపాధ్యాయులు, స్పెషల్ అసిస్టెంట్లు పూర్తి స్థాయిలో లేకపోవడంతో కొంత ఇబ్బంది కలుగుతోంది. దీంతో మరో 64 మంది అవసరం ఉండగా, అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. బుధవారం నుంచి వారు మూల్యాంకనానికి హాజరు కావాలని డీఈవో ప్రవీణ్‌కుమార్ ఆదేశాలు జారీ చేశారు. మూల్యాంకనం పక్బందీగా కొనసాగేలా డీఈవో ప్రవీణ్‌కుమార్ దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. విధుల్లో ఉన్న వారు స్పాట్ గదుల్లోకి సెల్‌ఫోన్లు తీసుకెళ్లకుండా బయట ఏర్పాటు చేసిన కౌంటర్లలో డిపాజిట్ చేయిస్తున్నారు. ప్రతీ ఉపాధ్యాయుడు రోజుకు 40 జవాబు పత్రాలను మూల్యాంకనం చేస్తున్నారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా ఆటోలో తరలిస్తున్న రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మంగళవారం సాయంత్రం పట్టుకున్నారు. వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ మండలంలోని కొమ్మెర గ్రామానికి చెందిన వేముల శేఖర్ అనే వ్యక్తి రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి వేమ్లానాయక్ జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో పట్టుకున్నారు. ఇట్టి రేషన్ బియ్యాన్ని స్థానిక రేషన్‌షాపుకు తరలించారు. ఈ సంఘటనపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

ఏకంగా పోలీస్ వాహనంతోనే రీల్స్

- ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు

నాగర్‌కర్నూల్ క్రైం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఏకంగా కొంత మంది యువకులు పోలీస్ వాహనంతోనే రీల్స్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేసిన సంఘటన వైరల్‌గా మారింది. ఈ సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. అమ్రాబాద్ సర్కిల్ పరిధిలోని ఈగలపెంట పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన పోలీస్ వాహనంలో అక్కడి అధికారికి తెలిసిన బంధువులు దైవ దర్శనం కోసం శ్రీశైలం వెళ్లారు. తిరిగి వస్తున్న క్రమంలో ఈగలపెంటకు వెళ్లి వారితో కలిసి అనంతరం పార్కు చేసిన ఆ వాహనంలో ఎక్కి దిగుతూ వీడియోలు చిత్రీకరించి దానిని రీల్స్ చేసి ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశారు. ఈ సంఘటనపై పోలీస్ అధికారులు సైతం సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తున్నది.

ఈ సంఘటనపై అమ్రాబాద్ సీఐ శంకర్‌ను వివరణ కోరగా, పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన ఒక అధికారి బంధువులని వచ్చి కలిసి వెళ్లే క్రమంలో వీడియోలు తీసుకుని రీల్స్ చేసినట్లు తెలిసిందన్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బస్సు, బైకు ఢీకొని ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు

వెల్దండ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఆర్టీసీ బస్సు, ద్విచక్రవాహనం ఢీకొని ఒకరు మృతి చెందారు. మరొకరు గాయపడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా, వెల్దండ మండల పరిధిలోని పెద్దాపూర్ గ్రామ సమీపంలో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ కురుమూర్తి తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా బడంగ్‌పేటకు చెందిన టీ ప్రవీణ్‌కుమార్ (44) మంగళవారం తన స్నేహితుడు గోపీకృష్ణతో కలిసి ద్విచక్రవాహనంపై హైదరాబాద్ నుంచి వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామానికి బయలుదేరారు. పెద్దాపూర్ సమీపంలో అచ్చంపేటకు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మరో బస్సును అధిగమించబోయి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్నది. దీంతో ప్రవీణ్‌కుమార్, గోపీకృష్ణ తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రవీణ్‌కుమార్ మృతి చెందాడు. గోపీకృష్ణ పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యంకోసం హైదరాబాద్‌కు తరలించారు. మృతుడి భార్య అక్షర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ కురుమూర్తి తెలిపారు.

క్రైం కార్నర్

హరితహారం మొక్కలు దగ్ధం



మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

వెల్దండ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ప్రమాదవశాత్తు నిప్పంటుకుని హరితహారం మొక్కలు కాలిపోయాయి. నాగర్‌కర్నూల్ జిల్లా, వెల్దండ మండల కేంద్రం సమీపంలో మంగళవారం ఈ సంఘటన జరిగింది. హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారి పక్కనే ఉన్న పొలంలో గడ్డికి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. దీంతో రోడ్డుకు పక్కనే నాటిన హరితహారం మొక్కలు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ఎంపీడీవో సత్యపాల్‌రెడ్డి, ఎంపీవో లక్ష్మణ్‌నాయక్ సంఘటనాస్థలానికి చేరుకున్నారు. అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు.

విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధం



దగ్ధమైన పశుగ్రాసాన్ని ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న గ్రామస్థులు

చారకొండ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, చారకొండ మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో విద్యుత్ తీగలు తగిలి పశుగ్రాసం దగ్ధమైంది. బాధితుడు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు చిలికేశ్వరం వెంకటయ్య తన పశువుల కోసం నల్గొండ జిల్లా కొండమల్లెపల్లిలో పశుగ్రాసాన్ని కొనుగోలు చేశారు. డీసీఎంలో తీసుకొస్తుండగా తన స్వగ్రామంలో విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగాయి. దీంతో వ్యాన్‌ను రోడ్డు పక్కనున్న పొలాల్లోకి తీసుకెళ్లారు. స్థానికులు నీళ్లు చల్లి మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే పశుగ్రాసం పూర్తిగా కాలిపోయింది. దగ్ధమైన పశుగ్రాసం విలువ రూ. 50 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

అలంపూరు ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : జోగుళాంబ గద్వాల జిల్లా, అలంపూరు మునిసిపాలిటీ పరిధిలోని తుంగభద్రా నది వంతెన కింద మంగళవారం ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. వంతెన కింద గుర్తు తెలియని మృతదేహం పడి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందింది. దీంతో వారు అక్కడికి చేరుకొని పరిశీలించారు. మృతుడు కర్నూలు జిల్లా బనగానపల్లెకు చెందిన ఆదిత్యశశాంక్‌గా గుర్తించారు. ఊపిరి ఆడకుండా ముఖానికి కవర్లు కట్టినట్లు, నోట్లో పైప్ పెట్టి గ్యాస్ వదిలలినట్లు సంఘటన స్థలం వద్ద లభించిన ఆధారాలను బట్టి తెలుస్తోంది. పథకం ప్రకారం హత్య చేసి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వెంకటస్వామి తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

నవాబ్‌పేట, ఏప్రిల్ 8(ఆంధ్రజ్యోతి) : పురుగుల మందు ప్రభావంతో అస్వస్థతకు గురైన వ్యక్తి, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మహబూబ్‌నగర్ జిల్లా, నవాబ్‌పేట మండలంలోని లోకిరేవు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ విక్రం తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కావలి సత్తయ్య (43) ఈ నెల మూడున తన పొలంలో వరి పంటకు పురుగుల మందు పిచికారీ చేశాడు. కానీ మాస్క్ ధరించకపోవడంతో అక్కడే సొమ్మసిల్లి పడిపోయాడు. సాయంత్రం 4 గంటల సమయంలో రమేశ్ అనే యువకుడు గమనించి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. వారు అతడిని జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మరుసటి రోజు కోలుకోవడంతో ఆసుపత్రి నుంచి ఇంటికి చేరుకున్నారు. 6వ తేదీన మరోసారి అస్వస్థతకు గురవడంతో మళ్లీ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాడు. కుమారుడు ప్రవీణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య

▸▸ కుటుంబ సమస్యలే కారణం

రాజోలి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కుటుంబ సమస్యలను భరించలేక ఓ మహిళ ఆత్మహత్య చేసుకున్నది. జోగుళాంబ గద్వాల జిల్లా, రాజోలి మండల కేంద్రంలో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ జగదీశ్వర్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాజోలికి చెందిన కటికె లలితా బాయి (55)కి భర్త, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలకు వివాహం అయింది. మిగతా ఇద్దరికి పెళ్లి కుదరకపోవడం, భర్తకు మతిస్థిమితం సరిగా లేకపోవడానికి తోడు ఆర్థిక ఇబ్బందులు ఎక్కువ కావడంతో నిత్యం బాధపడుతూ ఉండేది. ఈ క్రమంలో సోమవారం సాయంత్రం ఆమె పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయింది. కోడలు ఆమెను గమనించి కుమారుడికి ఫోన్ చేసి సమాచారం అందించి, చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతి చెందింది. కుమారుడు కిషోర్ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

కారులో మంటలు

▸▸ చిన్నారులకు తప్పిన పెనుప్రమాదం



కారులోని ఇంజన్‌లో మంటలను ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది

గద్వాల క్రైం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కారును స్టార్ట్ చేయగానే ఇంజన్లో నుంచి పొగలు వచ్చి, మంటలు వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన తండ్రి కారులో నుంచి చిన్నారులను దించి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. జోగుళాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఈ సంఘటన జరిగింది. పట్టణంలోని వీవర్స్ కాలనీకి చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి మంగళవారం ఉదయం పిల్లలను సరదాగా తిప్పుకొని వచ్చేందుకు కారులో ఎక్కించుకున్నాడు. స్టార్ట్ చేయగానే ఇంజన్‌లో నుంచి పొగలు వచ్చి, మంటలు వ్యాపించాయి. దీంతో వెంటనే అప్రమత్తమై చిన్నారులకు కిందకు దించేశాడు. మంటలను ఆర్పేందుకు యత్నించినా ఫలితం లేకపోవడంతో అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాడు. దీంతో ఫైర్ అధికారి రాకేశ్, సిబ్బంది గౌస్‌పాషా, జహంగీర్, బుగ్గన్న, సందీప్ అక్కడికి చేరుకొని మంటలను ఆర్పేశారు.



మొలకమామిడి గ్రామంలో వీడీసీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులు

యువతరం కదిలింది

▸▸ కలిసికట్టుగా గ్రామాభివృద్ధికి కృషి

▸▸ రూ.30 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులు



మొలకమామిడి గ్రామంలో అభివృద్ధి పనులకు భూమిపూజ అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ (ఫైల్)

అమ్రాబాద్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామాభివృద్ధే లక్ష్యంగా యువతరం కదిలింది. పుట్టి పెరిగిన ఊరి రుణం తీర్చుకునేందుకు ముందడుగు వేసింది. నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలం, కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మొలకమామిడి గ్రామం అచ్చంపేట - మద్దిమడుగు ప్రధాన రహదారికి అర కిలోమీటర్ దూరంలో ఉంటుంది. గ్రామంలో పుట్టి పెరిగి, వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు, వ్యాపారాల్లో స్థిరపడిన వారు చేయిచేయి కలిపారు. విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో గత జనవరి 12వ తేదీన గ్రామంలో బహిరంగ సభ నిర్వహించారు. సభకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు.

పలు అభివృద్ధి పనులు

విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో రూ.30 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అందుకు వృత్తి, ఉద్యోగాలు, వాపారాల్లో స్థిరపడిన గ్రామస్థులతో పాటు, దాతలు సహకరిస్తున్నారు. గ్రామంలో ఆంజనేయస్వామి ఆలయం, ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ, బస్సు షెల్టర్, క్రీడా ప్రాంగణం, ముఖద్వారం, పార్కు నిర్మాణాలు చేపట్టనున్నారు. ప్రస్తుతం పాఠశాల ప్రహరీ నిర్మాణం పూర్తి కావచ్చింది. ముఖద్వారం, బస్‌షెల్టర్, క్రీడా ప్రాంగణం, పార్కు తదితర పనులు పురోగతిలో ఉన్నాయి. ఏప్రిల్ చివరి నాటికి పనులను పూర్తి చేయించనున్నారు. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు, రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలను ఏర్పాటు చేయనున్నట్లు గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

జన్మభూమి రుణం తీర్చుకోవాలని..



పుట్టిన ఊరు రుణం తీర్చుకోవాలని గ్రామ పెద్దల సహకారంతో గ్రామాభివృద్ధి కమిటీని (వీడీసీ) ఏర్పాటు చేసుకున్నాం. కమిటీ సభ్యుల సూచన మేరకు అభివృద్ధి పనులకు నిధులను సమీకరించుకొని పనులను చేపట్టాం. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాటు గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు, సీసీ రోడ్ల నిర్మాణాన్ని కూడా ప్రజాప్రతినిధులు, దాతల సహకారంతో పూర్తి చేయించేందుకు కృషి చేస్తాం.

- బి.జనార్ధన్, వీడీసీ అధ్యక్షుడు

గ్రామాభివృద్ధికి తోడ్పడాలని..



అన్ని రంగాల్లో వెనుకబడిన మా గ్రామాన్ని విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి చేయాలని నిర్ణయించుకున్నాం. గతంలో మా పూర్వీకులు ప్రజల ఉమ్మడి అవసరాల కోసం కొను గోలు చేసిన నాలుగున్నర ఎకరాల్లో క్రీడా ప్రాంగణం, పార్కు ఒకే దగ్గర ఏర్పాటు చేయనున్నాం. ఇంకా పలు అభివృద్ధి పనులు చేపట్టనున్నాం.

- బుడిగమల్ల ఓంకార్

పూలతేరుపై శ్రీరామచంద్రుడు

▸▸ రామనామ స్మరణతో మార్మోగిన సిరసనగండ్ల

▸▸ స్వామి దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

▸▸ నేడు పెద్ద రథోత్సవం



స్వామివారి దర్శనం కోసం క్యూ కట్టిన భక్తులు

చారకొండ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : నాగర్‌కర్నూల్ జిల్లా, చారకొండ మండలంలోని సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున పూలతేరు (చిన్న రథం) ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తుల శ్రీరామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ముందు ఆలయ చైర్మన్ ఢేరం రామశర్మ, ఈవో ఆంజనేయులు ఆధ్వర్యంలో చిన్న రథాన్ని పూలు, మామిడి తోరణాలతో అలంకరించారు. అనంతరం ఉత్సవ మూర్తులను రథంలో ఉంచి పూజలు చేశారు. అనంతరం భక్తులతో కలిసి రథాన్ని లాగారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు రథోత్సవం లో పాల్గొని, అనంతరం సీతారామచంద్ర స్వామిని దర్శించుకొని పూజలు చేశారు.

అలాగే క్షేత్రంలోని శివదత్తాత్రేయ, పరశురాముడు, ముక్కిడి పోచమ్మతల్లి, గుట్ట దిగువన కొలు వైన మైసమ్మతల్లిని దర్శించుకొని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. రాత్రి స్వామి వారికి గరుడ సేవ నిర్వహించారు. బుధవారం రాత్రి నిర్వహిం చనున్న పెద్దర థం (బ్రహ్మోత్సవం) ఊరేగింపు గురువారం తెల్లవారుజాము వరకు కొనసాగుతుందని ఆలయ చైర్మన్ ఢేరం రామశర్మ తెలిపారు. ఆలయ మేనేజర్ నిరంజన్, ఆలయ పూజారులు ఢేరం మురళీధరశర్మ, ఢేరం లక్ష్మణశర్మ, ఢేరం వేణుశర్మ, ఢేరం ఆనందశర్మ, ఢేరం గోపిశర్మ, ఢేరం భాస్కరశర్మ, ఢేరం ప్రవీణ్ శర్మ పాల్గొన్నారు.

పాహిమాం పరమేశ్వరా

▸▸ చేగుంటలో కొలువుదీరిన పార్వతీ పరమేశ్వరులు

▸▸ నేటి నుంచి 12వ తేదీ వరకు జాతర

▸▸ ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



చేగుంట గ్రామంలోని పార్వతీ పరమేశ్వరుల ఆలయం

కృష్ణ, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : పార్వతీ పరమేశ్వరుల నామస్మరణతో చేగుంట గ్రామం మార్మోగనున్నది. నారాయణపేట జిల్లా, కృష్ణ మండల పరిధిలోని ఈ గ్రామంలో పార్వతీ పరమేశ్వరులు కొలువై ఉన్నారు. ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు ఇక్కడ జాతర నిర్వహించనున్నారు. అందుకోసం ఆలయ నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 9వ తేదీ బుధవారం తెల్లవారుజామున ప్రధాన అర్చకుడి ఆధ్వర్యంలో స్వామి, అమ్మవార్లకు పంచామృతం, రుద్రాభిషేకాలు నిర్వహించనున్నారు. అనంతరం అలంకరణ, నైవేద్య సమర్పణ ఉంటాయి. ఆ తర్వాత భక్తుల దర్శనానికి అనుమతిస్తారు. సాయంత్రం 5:30 గంటలకు ప్రభోత్సవం నిర్వహించనున్నారు. 10వ తేదీ గురువారం తెల్లవారుజామున కృష్ణానది నీటితో మూలమూర్తులకు అభిషేకం నిర్వహించనున్నారు. డా.క్షీరాలింగ మహాస్వామి ఆధ్వర్యంలో సాయంత్రం 5.30 గంటలకు రథోత్సవం నిర్వహించనున్నారు. రాత్రి నాటక ప్రదర్శన నిర్వహించనున్నారు. శుక్రవారం తెల్లవారుజామున స్వామి అమ్మవార్లకు అభిషేకం, అలంకరణ, నైవేద్య సమర్పణ ఉంటాయి. సాయంత్రం సందెపు రాళ్ల పోటీలు, విజేతలకు బహుమతి ప్రదానం నిర్వహించనున్నారు. జాతరకు రాష్ట్రంతో పాటు, కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. ఇక్కడి స్వామిని పూజిస్తే సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. భక్తులు తమ కోర్కెలు నెరవేరాలని, సమస్యలు పరిష్కారం కావాలని కొబ్బరికాయను ఎర్రని వస్త్రంతో చుట్టి ఆలయం ముందున్న మర్రిచెట్టుకు కట్టడం ఆనవాయితీగా వస్తోంది. అనంతరం నైవేద్యాన్ని సిద్ధం చేసుకొని, జ్యోతులను మోస్తూ పార్వతీ పరమేశ్వరులకు సమర్పిస్తారు. చివరిరోజు డాక్టర్ క్షీరలింగేశ్వర మహాస్వామి ప్రవచనం, భక్తులకు ఆశీర్వచనం ఉంటుంది.



గుట్టమీదితండాలో సామూహిక హోమాలు చేస్తున్న భక్తులు

ఘనంగా హోమాలు

ఉప్పునుంతల, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల పరిధిలోని గుట్టమీదితండా గ్రామంలో కాళికాదేవి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా మంగళవారం వేద పండితులు సామూహిక హోమాలు, విగ్రహాలకు ధాన్యాధివాసంతో పాటు మంగళహారతి తీర్థ ప్రసాద వితరణ నిర్వహించారు. బుధవారం విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దేవస్థాన కమిటీ తెలిపారు.

మార్చాలలో వైభవంగా రథోత్సవం

కల్వకుర్తి, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి): నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామంలో వేంకటేశ్వర స్వామి దేవాలయంలో బ్రహ్మోత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం రథోత్సవం కనుల పండువగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన తేరుపై వేంకటేశ్వరస్వామి మూల విరాట్‌ను ఉంచి గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో తేరును లాగారు.

ఉదయం 4:30 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు గ్రామం వేంకటేశ్వర నామస్మరణతో మార్మోగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి దర్శించుకున్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఉన్నారు.



రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీకి ఎంపిక



ద్రోణదత్త

మహబూబ్‌నగర్ స్పోర్ట్స్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన క్రీడాకారుడు ద్రోణదత్త బాస్కెట్‌బాల్ జాతీయ స్థాయి టోర్నీకి ఎంపికయ్యాడు. పాండిచ్చేరిలో తొమ్మిది నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ టోర్నీలో ఆయన పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయనను బాస్కెట్‌బాల్ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్, నస్రుల్లా హైదర్ అభినందించారు. టోర్నీలో ప్రతిభ చాటి రాష్ట్ర జట్టు విజయానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

అలంకరణ చేపల సాగుతో ఉపాధి



శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఐసీఏఆర్ - నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ డైరెక్టర్ డా.ఎస్‌బి బార్బుద్దే

పెబ్బేరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : అలంకరణ చేపల సాగుతో ఉపాధి పొందొచ్చని ఐసీఏఆర్ నేషనల్ మీట్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్‌బీ బార్బుద్దే అన్నారు. వనపర్తి జిల్లా, పెబ్బేరు మత్స్య కళాశాలలో ఐసీఏఆర్, ఎన్‌ఎంఆర్‌ఐ సహకారంతో ఏర్పాటు చేసిన అలంకరణ చేపల ఉత్పత్తి, మార్కెటింగ్‌పై మంగళవారం ఏర్పాటు చేసిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మత్స్య రైతులు, విద్యార్థులు, యువ పారిశ్రామిక వేత్తలకు అలంకరణ చేపలపై శాస్త్రీయ అవగాహనతో పాటు, మార్కెటింగ్ వ్యూహాలపై అవగాహన కల్పించేందుకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ బసవరెడ్డి, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగలక్ష్మి, డాక్టర్ భానుప్రకాష్, డాక్టర్ ముత్తప్ప ఖివి, బోధనా సిబ్బంది పాల్గొన్నారు.

ధ్యానులను ఆకర్షిస్తున్న ఓంకారపురేశ్వరం

▸▸ ఎత్తయిన కొండల నడుమ అష్టాదశ పిరమిడ్లు



ఓంకార పురేశ్వరంలోని అష్టాదశ పిరమిడ్లు

అచ్చంపేట రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ధ్యానులు, ఆధ్యాత్మిక వేత్తలను ఓంకారపురేశ్వరం ఆకర్షిస్తోంది. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణానికి 12కిలోమీటర్ల దూరంలో ఈ క్షేత్రం ఉంది. ఎత్తయిన కొండల నడుమ రెండు ఎకరాల విస్తీర్ణంలో 18 శక్తి పీఠాల పేర్లతో 18 పిరమిడ్లను నిర్మించారు. పిరమిడ్ల మధ్య ఏర్పాటు చేసిన కొలనుల్లో ఎల్లప్పుడూ నీరు ఉండటంతో వాతావరణం చల్లగా ఉంటుంది. దీంతో వేసవిలో ఇక్కడ సేద తీరేందుకు ప్రజలు కుటుంబాలతో తరలివస్తూ ఉంటారు. పిల్లలు ఆడుకునేందుకు చక్కని పార్కు కూడా అందుబాటులో ఉంది. అలాగే ఇక్కడి పిరమిడ్లలో ధ్యానం చేసేందుకు సాధకులు వస్తుంటారు.

ఇంటర్వ్యూ

అర్హులకే సంక్షేమ పథకాలు

- ఎంపీడీవో గోవిందరావు



పాన్‌గల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందేలా చూస్తామని ఎంపీడీవో గోవిందరావు అన్నారు. మంగళవారం 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

వేసవిలో ఉపాధి కూలీలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించారు?

ఉపాధి పనులు జరిగే చోట కూలీలకు వడ దెబ్బ తగలకుండా షాడో నెట్టులను ఏర్పాటు చేశాం. తాగునీటి వసతి కల్పించి తగిన జాగ్రత్తలు సూచించాం.

మండలంలో తాగునీరు సరిగా అందుతుందా?

మండల ప్రజలకు తాగునీరు ఎలాంటి ఇబ్బందులు లేవు. ఏమైనా ఇబ్బందులు జరిగితే స్థానిక బోర్ల నుంచి అందిస్తాం.

గ్రామ కార్యదర్శులు సక్రమంగా పని చేస్తున్నారా?

గ్రామ కార్యదర్శులను నిత్యం పర్యవేక్షిస్తున్నాం. సకాలంలో విధులకు హాజరవుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు ఎన్ని?

ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కోసం మండల ప్రజలు 4,947 మంది దరఖాస్తులు చేసుకున్నారు.

ఏ గ్రామంలో ఇళ్ల నిర్మాణం కొనసాగుతుంది?

పైలెట్ గ్రామ పంచాయతీ అయిన మాధవరావుపల్లిలో ఇళ్ల నిర్మాణం సజావుగా కొనసాగుతుంది. 57 ఇళ్లు మంజూరయ్యాయి. 29 ఇళ్లకు మార్కింగ్ ఇచ్చాం. 8 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో నిర్మాణం కొనసాగుతుంది.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు ఎన్ని వచ్చాయి?

మండలంలో బీసీలు 344, ఎస్సీలు 100, ఎస్టీలు 50, మైనార్టీలు 17, మొత్తం 511 దరఖాస్తులు అందాయి.

న్యూస్ బాక్స్

చెక్కుల అందజేత

పెబ్బేరు రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాంపురం, తోమాలపల్లి గ్రామాలకు చెందిన గౌనికడి మద్దిలేటికి రూ.16 వేలు, భానుప్రకాష్ రూ.58 వేలు, ఖాదర్ రూ.36 వేలు, విష్ణుయాదవ్ రూ.23 వేలు, మోహన్‌రెడ్డి రూ.22 వేలు, బత్తుల మమత రూ.9 వేలను సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను మంగళవారం బాధితులకు అందజేశారు. రామన్‌గౌడ్, సురేందర్‌గౌడ్, మహదేవ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ క్యాంపులో విద్యార్థుల శ్రమదానం

వనపర్తి రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి మండల పరిధిలోని చందాపూర్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వనపర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (కో-ఎడ్యుకేషన్) విద్యార్థులు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రెండో రోజు స్పెషల్ క్యాంపు నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రం చేయడమే కాకుండా స్వచ్ఛభారత్- శ్రమదానం పాటించి, పాఠశాల వెనుక భాగంలోని ముళ్ల కంప తొలగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి దామ్‌సింగ్, సహాయ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వెంకటస్వామి, చందాపూర్ రాజేష్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి సంతాపం

రేవల్లి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : రేవల్లి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రఘురామారావు సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎస్.నిరంజన్‌రెడ్డి మంగళవారం వారి ఇంటికి చేరుకుని వారి పార్థివ దేహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం పార్టీ కోసం ఎప్పుడు కష్టపడి పని చేసిన వ్యక్తి రఘు రామారావు అని అన్నారు. వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు. నాగం జనార్దన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, గట్టుయాదవ్, వాకిటి శ్రీధర్, రాములు, సేనాపతి సంతాపం వ్యక్తం చేశారు.

మంత్రిని కలిసిన నాయకులు

కొత్తకోట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మునిసిపాలిటీని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ నాయకులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితో ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం హైదరాబాద్‌లో కలిసి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. మంత్రికి వినతి పత్రం అందజేసిన వారిలో కృష్ణారెడ్డి, బోయోజ్, బీచుపల్లి యాదవ్, డాక్టర్ బాబు, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, లతీఫ్, జేసీబీరాము తదితరులు ఉన్నారు.

సర్టిఫికెట్ల అందజేత



సర్టిఫికెట్లు పొందిన విద్యార్థులు

అమరచింత/ ఆత్మకూరు, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ తెలంగాణ వారు నిర్వహించిన క్యాంపులో ఆత్మకూరు శ్రీవాణి హై స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు మంగళవారం ఆత్మకూరు శ్రీవాణి హై స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్ఐ నరేందర్ పాల్గొని విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. ఈ సందర్భంగా 130 మంది విద్యార్థులకు ఈ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. శ్రీవాణి హై స్కూల్ అకాడమిక్ అడ్వైజర్ టీజే విశ్వకర్, డాక్టర్ రాములు, ఉపాధ్యాయులు లత, గంగాధర్, అభిలాష, స్కౌట్స్ అండ్ గైడ్స్ స్టేట్ సెక్రటరీ అజిత్ నాయుడు, క్యాంపు ఆఫీసర్ హరికృష్ణ రాము నాయక్, స్కౌట్స్ మాస్టర్ రాఘవేందర్ పాల్గొన్నారు.

వేతనాల వ్యథలు

- ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎన్‌హెచ్‌ఎం కార్మికులు
- పట్టించుకోని అధికారులు



వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

వనపర్తి వైద్యవిభాగం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ ఆసుపత్రిలో పని చేస్తున్న వైకేఎస్ ఏజెన్సీ కార్మికుల వేతనాల గోస ఎవరికీ పట్టడం లేదు. మార్చి 2022 నుంచి విధులు నిర్వహిస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో అందక ఆర్థిక ఇబ్బందులతో నానా అవస్థలు పడుతున్నారు.

రెండు ఏజెన్సీల్లో కార్మికుల విధులు...

వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో సెక్యూరిటీ, పేషంట్‌కేర్, స్వీపర్ పనులు చేయడానికి ప్రభుత్వం టెండర్ ప్రక్రియ ద్వారా రెండు ఏజెన్సీలకు కాంట్రాక్ట్ పద్ధతిలో పనులు అప్పగించింది. అందులో ఒకటి అంబెన్స్ ఏజెన్సీ కాగా మరొకటి వైకేఎస్ ఏజెన్సీ వైకేఎస్ మాత్రం కార్మికులకు కనీసం పండుగలు వస్తే కూడా వేతనాలు చెల్లించకుండా కఠినంగా వ్యవహరిస్తోందని కార్మికులు వాపోతున్నారు.

పలు విభాగాల్లో కార్మికులు...

ఎన్‌హెచ్‌ఎం పథకం ద్వారా పనులు చేస్తున్న కార్మికులు ప్రభుత్వ ఆసుపత్రిలో దాదాపు 21 మంది వరకు ఉన్నారు. వీరిలో సెక్యూరిటీ కార్మికులకు, పేషంట్‌కేర్ కార్మికులకు నెలకు రూ.8,500, స్వీపర్లకు రూ.7,500 మాత్రమే చెల్లిస్తున్నారు. అంతేకాకుండా డాటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.13 వేలు, థియేటర్ అసిస్టెంట్లకు రూ.13,780 మాత్రమే అతి తక్కువ వేనాలు చెల్లిస్తున్నారని, పీఎఫ్, ఈఎస్ఐ చెల్లింపులో కూడా భారీ స్థాయిలో అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కార్మికులకు జీవోలు వర్తించవా..



ఎన్‌హెచ్‌ఎం కార్మికులకు ప్రభుత్వ జీవోలు వర్తించవా? కార్మికులకు నెలల తరబడి వేతనాలు చెల్లించకుంటే వారి జీవనం ఎలా గడుస్తుంది. ఒకే చోట పని చేస్తున్న కార్మికుల వేతనాల్లో వ్యత్యాసం ఉండటం అంటేనే కాంట్రాక్ట్ దోపిడీ విధానానికి నిదర్శనం. మారిన గత కాంట్రాక్టర్‌తో దోపిడీకి గురైన సొమ్మును రికవరీ చేసి ప్రస్తుతం కొన సాగుతున్న ఏజెన్సీతో జీవో 60 ప్రకారం ఎన్‌హెచ్‌ఎం కార్మికులకు రూ.13,600 చెల్లించాలి. తక్కువ వేతనం చెల్లిస్తున్న కాంట్రాక్టర్‌పై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలి.

- సురేష్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి

పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం ఇవ్వాలి



కొత్తకోటలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

కొత్తకోట, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : పిల్లల ఎదుగుదలకు బాలింతకు పౌష్టికాహారం అందించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం పట్టణంలోని దండుగడ్డ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. పిల్లలు పుట్టిన తర్వాత తొలి రెండేళ్లు కీలకమన్నారు. పిల్లల శారీరక, మానసిక ఉల్లాసంగా ఉండాలంటే మంచి ఆహారం అందించాలన్నారు. అంతకు ముందు అంగన్‌వాడీ ఎదుట ఉన్న పాఠశాల ఉపాధ్యాయులు నర్సమ్మ, చంద్రశేఖర్ కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రం, రేషన్ దుకాణాన్ని సందర్శించారు. లబ్ధిదారులందరికీ సన్న బియ్యం అందించాల్సిన బాధ్యత డీలర్లదేనన్నారు. జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు, జిల్లా పౌరసరఫరాల అధికారి కాశీవిశ్వనాథ్, వెంకటేశ్వర్లు, ఉన్నారు.

మరమ్మతులు పూర్తి చేయాలి

మదనాపురం : పాఠశాల తరగతి గదుల మరమ్మతులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం మండలంలోని అజ్జకొల్లు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి మాట్లాడారు. గదుల నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

గర్భిణుల ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి

వనపర్తి రాజీవ్‌చౌరస్తా : గర్భిణుల ఆరోగ్యంపై, వారికి పోషకాహారం ఇవ్వడంతో కలిగే ప్రయోజనాలపై వారి కుటుంబ సభ్యులకు, భర్తలకు పూర్తిగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం నుంచి 22 వరకు నిర్వహించనున్న పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు, సుధారాణి పాల్గొన్నారు.

మోసపూరిత హామీలకు ప్రజలు బలి



జెండావిష్కరణలో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ

వనపర్తి రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలు బలి అయ్యారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణ పరిధిలోని రాజనగరంలో బీజేపీ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బూత్ స్థాయిలోపార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి మోసపూరిత హామీలకు బలైనటువంటి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలం పాలన చూసి విసుగు చెందారని అన్నారు. బాలరాజు పద్మక్క, కిరణ్, నవీన్, అరవింద్, పాల్గొన్నారు.

నూతన టెండర్ విధానాన్ని ప్రకటించాలి

వనపర్తి వైద్యవిభాగం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : కనీస వేతనం రూ.24 వేలు పెంచుతూ నూతన టెండర్ విధానాన్ని ప్రకటించాలని మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్మయిని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. చాలీచాలని వేతనాలతో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రోహిణి, కార్మికులు వరుణ్, శేఖర్, సైదాబేగం, మన్నెమ్మ, లక్ష్మి, బొజ్జమ్మ, రాజేశ్వరి, లత, నారమ్మ, శారద, భారతి, శివలీల, శ్రీదేవి, లావణ్య, శోభ, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఊర చెరువులో మొసలి

చిన్నంబావి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : వీపనగండ్ల మండల కేంద్రంలోని ఊర చెరువులో మొసలి ఉందని గ్రామస్థులు పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డికి తెలియజేశారు. ప్రజలు చెరువు వద్ద దుస్తులు ఉతికేందుకు వెళ్లవద్దని పంచాయతీ కార్యదర్శి తెలియజేశారు.

తాగునీటిని వృథా చేయొద్దు

చిన్నంబావి ఏప్రిల్ 3 (ఆంధ్రజ్యోతి) : వీపనగండ్ల మండల పరిధిలో గోపాల్‌దిన్నె రిజర్వాయర్‌ను మిషన్ భగీరథ ఏఈ మెహర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. తాగునీటిని వృథా చేయవద్దని, ప్రతీ ఒక్కరు నల్లాలకు మూతలు పెట్టాలని సూచించారు.

విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న చంద్రశేఖర్

పాన్‌గల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : వైద్య సిబ్బంది విధులపై నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం వైద్య సిబ్బంది సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అసంక్రమిత వ్యాధుల మధుమేహ స్ర్కీనింగ్, ఆన్‌లైన్ గురించి వేసవి కాలంలో వచ్చే వడదెబ్బ, సన్ స్ట్రోక్ మిషన్ ఇంద్ర ధనుస్సు, ప్రసవాల గురించి వివరించారు. రామయ్య, సుమనశ్రీ, శాంతమ్మ, సతీష్ పాల్గొన్నారు.

ప్రమాద బీమా రూ.10 లక్షలకు పెంచాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పాన్‌గల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమా రూ.10 లక్ష లకు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్రీహరి, మోష డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కేతేపల్లిలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండో మహాసభలను జిల్లా అధ్యక్షుడు శ్రీహరి పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం శ్రీరామ్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ప్రస్తుతం ప్రమాద బీమా రూ.6 లక్షలే ఉందని, దాన్ని రూ.10 లక్షలకు పెంచాలని అన్నారు. సాధారణ మరణానికి లక్ష 30వేలు ఇస్తున్నారని, దానిని రూ.ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, ఏఐటీయూసీ జిల్లా గౌరవధ్యక్షుడు భరత్, నాయకులు అరుణ, శ్రీరామ్, గోపాలకృష్ణ, కళావతమ్మ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

15 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధక్షుడిగా చిన్న కురుమయ్య, ప్రధాన కార్యదర్శిగా రమేష్, ఉపాధ్యక్షుడిగా తిరుపతి, కుమ్మరి రాములు, సహాయ కార్యదర్శులుగా బాలరాజు, ఆనంద్, కోశాధికారిగా మహేష్, చిన్న వెంకటేష్, 9 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

లారీ డ్రైవర్‌పై కేసు నమోదు

పెబ్బేరు రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రంగాపురం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న కారును వెనుకాల నుంచి లారీ ఢీ కొట్టగా.. కారు ప్రమాదానికి గురైన సంఘటనలో లారీ డ్రైవర్ తిమ్మప్పపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యుగేంధర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అన్నోజిగూడ, హైదరాబాద్ నివాసానికి చెందిన వెటర్నరీ డాక్టర్ జక్కుల శ్రీనివాస్ తన మేనేజర్ వంగూరు ప్రవీణ్‌రెడ్డితో కలిసి మంగళవారం హైదరాబాద్ నుంచి సొంత పనిపై గద్వాలకు వెళ్తున్నాడు. రంగాపురం బస్‌స్టేజీ వద్దకు రాగానే కారును వెనకాల నుంచి లారీ ఢీ కొట్టినట్లు తెలిపారు. దీంతో కారు ధ్వంసమవగా.. అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి ప్రమాదం కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్నారు.

ఉపాధి కూలీలకు అవగాహన

రేవల్లి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : నాగపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో మహత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు ఏపీవో నరసింహ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కొలతల ప్రకారం రూ.307 కూలీ రేటు వచ్చే విధంగా పని చేయాలని తెలిపారు. అదే విధంగా ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశంలో నీటి వసతి, ఓఆర్ఎస్ ప్యాకెట్లు కనీస వసతులు ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శికి సూచించారు.

సన్న బియ్యం పంపిణీ

రేవల్లి ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఏదుల మండల కేంద్రంలో సన్న బియ్యం కార్యక్రమాన్ని తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో రాములు ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభేందర్‌రెడ్డి, గోపాల్‌యాదవ్, వెంకటయ్య, జనార్దన్‌రెడ్డి, పార్టీ నాయకులు, రేషన్ డీలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్ : మండల పరిధిలోని తాటిపాములలో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తున్న సన్న బియ్యంను మండల అధ్యక్షుడు రాములు యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. సన్న బియ్యం పేద ప్రజలకు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. తహసీల్దార్ అనురాధ, ఆర్ఐ రాధాకృష్ణ, వాసుదేవ రెడ్డి, కురుమన్న పాల్గొన్నారు.

హౌసింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులను శాలువాతో అభినందిస్తున్న మోహన్

వనపర్తి రూరల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : వనపర్తి పట్టణ కేంద్రంలోని బండారు నగర్ మున్నూరు కాపు హాల్‌లో ప్రేజర్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం హౌసింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొమ్ము మహేష్ ప్రధాన కార్యదర్శిగా అంజి యాదవ్, ఉపాధ్యక్షుడిగా ప్రేమ్ సాగర్‌లను హౌసింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సంఘం నాయకులు ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను గురు రాఘవేంద్ర ఆర్ట్స్ అండ్ పైన్స్ పెయింటర్ ప్రొప్రైటర్ మోహన్ శాలువాతో అభినందించారు.

ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు ప్యాంట్లు

వనపర్తి విద్యా విభాగం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని విద్యార్థులకు జూన్ 1 లోపు యూనిఫాం కుట్టించి డీఆర్‌డీఏ, మెప్మా సహకారంతో అందజేయనున్నట్లు జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 6, 7 తరగతి విద్యార్థులకు నిక్కర్ స్థానంలో ప్యాంట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం నుంచి వచ్చే ట్రాన్స్‌పోర్టు అలవెన్స్, ఎస్కార్ట్ అలవెన్స్, స్టైఫండ్ తదితర అంశాల గురించి వివరంగా తెలిపారు. కార్యక్రమంలో సమ్మిళిత విద్యా సమన్వయకర్త యుగంధర్, డీపీఎం అరుణ, మహానంది, శేఖర్, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

సమయం వృథా చేయకుండా చదువుకోవాలి



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న రజిని

పాన్‌గల్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలని పరీక్షల సమయం కావడంతో విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా చదివి అందరూ మంచి మార్కులు సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి రజిని అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాలికలు అంగీకరించి చేసుకున్న పెళ్లిళ్లు చట్ట ప్రకారం చెల్లవని, పెళ్లి చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు అవుతుందని తెలిపారు. అదే విధంగా బాలిక అనుమతితో శారీరకంగా కలిసినా.. అత్యాచారం కింద కేసులు నమోదు అవుతాయని తెలియజేశారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉత్తరయ్య, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రఘు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



శ్రీరంగాపూర్‌లో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో బాలేశ్వరి

ఖిల్లాఘణపురం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని డాక్టర్ రఘు తెలిపారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ 1వ సెంటర్‌లో మంగళవారం ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మానసిక అంగ వైకల్యం, బరువు తక్కువగా ఉన్న చిన్నారులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్‌కే డాక్టర్ స్వప్న, ఫార్మసిస్టు శ్రీవిద్య, లక్ష్మి, సిబ్బంది అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

గర్భిణుల సంరక్షణపై...

శ్రీరంగాపూర్ : మండల కేంద్రంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం గర్భిణుల సంరక్షణపై సీడీపీవో బాలేశ్వరి అవగాహన కల్పించారు. గర్భిణులు ఎక్కువ బరువు ఎత్తడం పనులు చేయించరాదని సూచించారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రంలో రెండు సంవత్సరాలలోపు పిల్లలకు పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఝాన్సీ లక్ష్మి, రాణి పాల్గొన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం



నిరసన తెలుపుతున్న సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ నాయకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఆర్ఎస్ఎస్, బీజేపీ ఫాసిస్ట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిద్దామని సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నారు. అఖిల భారత నిరసన దినాన్ని పాటిస్తూ.. ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో నిరసన తెలిపారు. దేశంలో ప్రజలందరూ అనేక సమస్యలపై పోరాడుతుంటే నరేంద్ర మోదీ ప్రభుత్వం మాత్రం మత ఉన్మాద, విద్వేషాలనే ప్రచారం చేస్తుందన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానాలపై కార్మిక వర్గం, రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, దళితులు, ఆదివాసీలు వీటికి వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. అరుణ్‌కుమార్, ప్రసాద్, గణేష్, కురుమన్న, వెంకటయ్య, వెన్నెల, చింతలన్న, జిలానీ, వినోద్, రమేష్, ఆనంద్, నరేష్, రాజు, రామచంద్ర పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



అంబలి కేంద్రంను ప్రారంభిస్తున్న యుగంధర్‌గౌడ్

మదనాపురం, ఏప్రిల్ 8, (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొన్నూరులో మంగళవారం అంబలి కేంద్రాన్ని బీసీ పొలిటికల్ రాష్ట్ర చైర్మన్ యుగంధర్‌గౌడ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. మండుతున్న ఎండల నుంచి ప్రజలు ఉపశమనం పొందడానికి అంబలి కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడుతాయని పేర్కొన్నారు. మహేందర్ నాయుడు, నరసింహాయాదవ్, శివ, రాఘవేంద్రగౌడ్, అంజన్నయాదవ్, రామన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికి జీపీవో ఏర్పాటు



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

వనపర్తి రాజీవ్‌చౌరస్తా, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం జీపీవో పోస్టుల నియామకాలు చేపడుతుందని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జీపీవోల నియామకం అంశంపై ప్రభుత్వం పూర్వ వీఆర్‌వోలు, వీఆర్ఏలకు అవకాశం కల్పించిన నేపథ్యంలో ఆప్షన్లు పెట్టుకునే విషయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలో పేతం చేసేందుకు ప్రభు త్వం జీపీవో పోస్టుల నియామకాలు చేపడుతుందని చెప్పారు. జీపీవోల నియామకం అంశంపై ప్రభుత్వం పూర్వ వీఆర్‌వోలు, వీఆర్ఏలకు అవకాశం కల్పించిందని, ఇందుకోసం వారి నుంచి ఆప్షన్లను కోరుతూ ఈ నెల 16 చివరి తేదీ పెట్టిందని తెలిపారు. సదరు పోస్టులకు సంబంధించిన బాధ్యతలు, తదితర అంశాలను అదనపు కలెక్టర్ వారికి తెలిపారు. ఏవో భాను ప్రకాష్, పూర్వ వీఆర్‌వోలు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులను ఆదుకోవాలి



నిరసన తెలుపుతున్న ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు

వనపర్తి వైద్యవిభాగం, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులపై స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ హైమావతి తీసుకుంటున్న నియంతృత్వ విధానాలతో సంస్థలోని ఉద్యోగుల జీవితాల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయని హెచ్‌వోడీ డాక్టర్ ఎన్ఎం ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని జనరల్ ఆసుపత్రి ఆవరణలో ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేస్తూ.. సీఎంకు పోస్టు ద్వారా వినతిపత్రాలు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 20 సంవత్సరాలకు పైగా సంస్థలో ఉద్యోగం చేస్తున్న తమకు కొత్తగా విధుల్లో చేరుతున్నట్లు జాయినింగ్ లెటర్లను పోస్టు ద్వారా పంపిస్తున్నారని, ఈ విధానంతో 20 సంవత్సరాలకు పైగా సర్వీస్ వృథా అవుతుందన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆగడాలను కట్టడి చేసి ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఉద్యోగులను ఆదుకోవాలని కోరారు. సంస్థ ఉద్యోగులు హిమబిందు, శ్రీనివాసులు, ఇబ్రహీం, లక్ష్మణ్‌నాయక్, తులసిదాస్ సిబ్బంది పాల్గొన్నారు.

ధరలు పెంచి పేదల నడ్డి విరుస్తున్న కేంద్రం



కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం నాయకులు

వనపర్తి టౌన్, ఏప్రిల్ 8 (ఆంధ్రజ్యోతి) : వంటగ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎండీ జబ్బార్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో సీపీఎం నాయకులు పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ.. నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బడా పెట్టుబడి దారులకు కొమ్ము కాస్తు వ్యవహరిస్తున్న తీరును మార్చుకోవాలన్నారు. ఐద్వా సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మి, పరమేశ్వరాచారి, మదన్, రమేష్, బీసన్న, రాములు, బాలరాజు, మంద మన్నెం, రత్నయ్య, పుల్లయ్య, గోర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.